క్లుప్తంగా

## కార్గిల్ స్థూపానికి ఎంపీ మాగుంట నివాళి



ఒంగోలు ఆర్మీ క్యాంటీన్‌లో కార్గిల్ స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు:

మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మిలటరీ క్యాంటీన్ వద్ద డిఫెన్స్ వెటరన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నెప్పలి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి కార్గిల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. మిలటరీ క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకట్రావు, మాజీ సైనికుల సంక్షేమ సంఘ ప్రతినిధులు కటారి బ్రహ్మయ్య, పి.దశరథరామయ్య, ఆలపాటి వెంకటేశ్వరరావు, మండవ వెంకటేశ్వర్లు, రాజేష్ ఖన్నా, పాశం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ ఆఫ్ ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...**

లయన్స్‌క్లబ్ ఆఫ్ ఎలైట్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేరళ మోడల్ స్కూల్లో క్లబ్ ఉపాధ్యక్షుడు శంకరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. క్లబ్ వ్యవస్థాపకుడు కూరపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామమూర్తి వేడుకలు నిర్వహించారు.

**ఐసీఏ ఆధ్వర్యంలో...**

ఇండియా క్రిస్టియా మినిస్ట్రీస్ (ఐసీఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. కొప్పోలులోని భవనం వెంకారెడ్డి ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మస్‌హా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనుబాషా నగదు బహుమతులు అందించారు. స్థానిక గాంధీరోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య నాయకులు కోడూరి కిషోర్ కుమార్, కారంశెట్టి కిరణ్‌కుమార్, తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పచ్చిపులుసు వెంకట శ్రీనివాసరావు, గుర్రం కృష్ణ, శనిగేపల్లి బదరీనాథ్, ఉషోదయ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**విద్యార్థులు లక్ష్యాలు అధిగమించాలి...**

కొత్తపట్నం: విద్యార్థులు లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి కోరారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కె.పల్లెపాలెంలో మూడు ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందించారు.

# మహనీయుల త్యాగాలు మరువలేం

- కలెక్టర్ దినేష్‌కుమార్
- ఘనంగా స్వాతంత్య్రదిన వేడుకలు



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



ఒంగోలు జీజీహెచ్‌లో జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్

ఒంగోలు అర్బన్: స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు మరవలేనివని, నేటి యువత వారి స్ఫూర్తితో దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. అనంతరం సిబ్బందికి స్వయంగా కలెక్టర్ స్వీట్లు పంచారు. ప్రకాశం భవనంలో జేసీ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించి మాట్లాడారు. డీఆర్వో శ్రీలత, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఐఎంఏ హాలులో అధ్యక్షుడు డాక్టర్ జాలాది మణిబాబు జెండా ఎగురవేశారు. అనంతరం పలువురు డాక్టర్లు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ డాక్టర్లు, ఐఆర్‌సీఎస్ చైర్మన్ ప్రకాష్, నరసింహారావు పాల్గొన్నారు. స్థానిక జీజీహెచ్‌లో ఆర్‌ఎంఓ డాక్టర్ చైతన్యవర్మ అధ్యక్షతన సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్ జెండా ఎగురవేశారు. ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసపత్రాలు అందజేశారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు, అసిస్టెంట్ ఆర్‌ఎంఓ డాక్టర్ మాధురి, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు జెండా ఆవిష్కరించి ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నారాయణరావు, డాక్టర్ తిరుమలరావు, ఇతర విభాగాల అధిపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు. కిమ్స్ హాస్పిటల్లో పారా మెడికల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రజని జెండా వందనం చేశారు. మెడికల్ సూపరింటెండెంట్ శ్రీహరి, సీఓఓ అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రిమ్స్‌లో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు



ఐఎంఏ హాలులో రక్తదానం చేస్తున్న డాక్టర్లు

## చిన్నారుల్లో విలువలు పెంపొందించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

ఒంగోలు: బాల్యం నుంచే విద్యార్థుల్లో విలువలు పెంపొందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా న్యాయస్థానాల సముదాయంలో నిర్వహించిన 77వ స్వాతంత్య్ర దినోత్సవంలో జాతీయజెండా ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా అదనపు న్యాయమూర్తులు ఆర్.శివకుమార్, డి.అమ్మన్నరాజా, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ నరసింహరాజు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లూరి సత్యశ్రీనివాసులు పాల్గొన్నారు.

**ముస్లింలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట...**

ఒంగోలు బండ్లమిట్ట నుంచి అద్దంకి బస్టాండు వెళ్లే రోడ్డులో ఉన్న మీనా మసీదు వద్ద ముస్లింలతో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు బేతంశెట్టి శైలజ, షేక్ ఇంతి జార్ తదితరులు పాల్గొని ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఎంపీ మాగుంట ఎగురవేశారు. బాలినేని, మాగుంట, మేయర్, బేతంశెట్టి శైలజ శాంతి కపోతాలు ఎగురవేశారు. అనంతరం మతపెద్ద సాధిక్‌తో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. బాలినేని, మాగుంటను షేక్ ఇంధాత్ దుశ్శాలువాతో సత్కరించారు.

**ఒంగోలు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**

ఒంగోలు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో జాతీయజెండా ఎగురవేశారు. అధ్యక్షుడు పొన్నం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక లాయరుపేటలోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో ప్రిన్సిపాల్ నాగూర్‌వలి జెండా వందనం చేశారు. పాఠశాల స్థాయిలో ఎన్నికలు నిర్వహించారు.

**పేస్, రైజ్ కాలేజీల్లో...**

జాతీయ రహదారి వెంట పేస్ కాలేజీ వద్ద వెయ్యి అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ముందుగా కాలేజీలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, తదితరులు పాల్గొన్నారు. రైజ్ కాలేజీలో కార్యదర్శి శిద్దా హనుమంతరావు జాతీయజెండా ఎగురవేసి మాట్లాడారు. డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.భాస్కరరావు ప్రతిజ్ఞ చేయించారు. ఆవరణలోని మహాత్ముని విగ్రహానికి నివాళులర్పించారు. చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, వైస్ చైర్మన్ శిద్దా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట, మేయర్ గంగాడ

**పోలీసు ట్రైనింగ్ కళాశాలలో...**

ఒంగోలు టౌన్: స్థానిక పోలీసు ట్రైనింగ్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఆర్.దామోదర్ జెండా ఆవిష్కరించారు. పీటీసీలో శిక్షణ పొందుతున్న ప్రజా రవాణా శాఖకు చెందిన కానిస్టేబుళ్ల కవాతు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ కేజీఎం చిరంజీవి, ఆర్ఐ సబ్బారావు, మెడికల్ ఆఫీసర్ డి.మానస తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసపత్రాలు అందజేశారు.

**జిల్లా జైలులో...**

జిల్లా జైలులో సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి జెండా ఎగురవేసి ప్రసంగించారు. చీఫ్ హెడ్ వార్డర్ బి.శ్రీనివాసరావు, మహిళా వార్డర్ కె.పద్మకు గుంటూరు రేంజి ఐజీ క్యాష్ రివార్డు ప్రకటించారు. ఖైదీలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు, జైలు సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. కారాగార వైద్యాధికారి కె.ఎస్.వి.ఎస్.బ్రహ్మతేజ, డిప్యూటీ జైలర్ ఎన్.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

**సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో...**

ఒంగోలు మెట్రో: ఒంగోలు సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, క్లబ్ అధ్యక్షుడు తాతా శ్రీనివాసులు, కార్యదర్శి మొగలిపువ్వు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**చెన్నకేశవస్వామి దేవస్థానంలో...**

స్థానిక చెన్నకేశవస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానాలలో ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు జెండా ఆవిష్కరించారు. కార్యనిర్వహణాధికారి డి.రజనికుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

**ఒంగోలు మండలంలో...**

ఒంగోలు రూరల్: ఒంగోలు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పసుపులేటి మురళి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పల్లపోలు మల్లికార్జున రెడ్డి, కరవది పీహెచ్‌సీలో డాక్టర్ వాణి, కరవది జెడ్పీ హైస్కూల్లో సర్పంచ్ డి.కోటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ముక్తినూతలపాడులో జెడ్పీ హైస్కూల్లో వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య, త్రోవగుంటలో చల్లా బ్రహ్మయ్య, కార్పొరేటర్ సామ్రాజ్యం, వలేటివారిపాలెంలో సర్పంచ్ నలమోతు సౌజన్య, చేజర్లలో సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి, యరజర్లలో సర్పంచ్ తమ్మిశెట్టి రాములమ్మ, సర్వేరెడ్డిపాలెంలో కార్యదర్శి భాగ్యలక్ష్మి, చింతాయగారిపాలెంలో సర్పంచ్ నాయుడు శ్రీనివాసులు, దశరాజుపల్లిలో సర్పంచ్ మహాలక్ష్మి, ఉలిచిలో సర్పంచ్ మంచు మురళి, గుండాయపాలెంలో సర్పంచ్ రేవు సౌజన్య, దేవరంపాడు దళితవాడలో సర్పంచ్ మహాలక్ష్మి, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండా ఆవిష్కరణ చేశారు.



పీటీసీలో గౌరవవందనం స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్ దామోదర్



జిల్లా జైలులో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి



రైజ్ కాలేజీలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు



మీనా మసీదు వద్ద కేక్ కట్ చేస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట



చెన్నకేశవస్వామి దేవస్థానంలో...



ఒంగోలు ఎంపీడీవో కార్యాలయంలో మొక్క నాటుతున్న ఎంపీడీవో, ఎంపీపీ



ఒంగోలు తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మురళి





లాయర్‌పేట నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో స్వాతంత్య్ర సంబరాలు

# వీరులను స్మరించుకుందాం

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి అశువులుబాసిన వీరులు ఎందరో ఉన్నారని, వారిని స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మండలంలోని మల్లవరంలో వైఎస్సార్ విజయ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలకు 77వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, నాగులుప్పలపాడు మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు మండవ బాలచంద్ర మౌళి, నర్రా సురేష్, శ్రీకాంత్, మందా చిన్న, జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, సుబ్బయ్య, సన్నపురెడ్డి రమణమ్మ, రాయపాటి రమేష్, కొమ్మూరి సుధాకర్, శ్రీనివాసరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయంలో...**

మద్దిపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ సుబ్బారావు, ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, ఏపీఓ ధనుంజయ, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, మందా చిన్న, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, ఉన్నం కామేశ్వరరావు, సుబ్బారావు, కోఆప్షన్ మాజీ మెంబర్ మజీద్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని కొలచనకోటలో జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

**రాచవారిపాలెంలో పాల్గొన్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ అశోక్‌బాబు...**

మద్దిపాడు మండలంలోని రాచవారిపాలెం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు హాజరై మాట్లాడారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అంబేడ్కర్‌నగర్ వాసులు 130 అడుగుల జెండా ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎంలు శివజీవన్, భువనేశ్వరి, సర్పంచ్ నాగమల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



మల్లవరంలో విజయభవన్ వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, నాయకులు



జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుబ్బారావు





చీమకుర్తిలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

**ఉత్తమ పరిపాలనాధికారిగా సుబ్బారావు**

మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సీహెచ్‌వీ సుబ్బారావు ఉత్తమ పరిపాలనాధికారిగా ఎంపికయ్యారు. ఒంగోలులోని జెడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు అభినందించారు.

**చీమకుర్తి మండలంలో...**

చీమకుర్తి: చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పీ మధుసూదన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చల్లా అంకులు, చీమకుర్తి జెడ్పీ బాలికల హైస్కూల్లో జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎస్ఎంసీ చైర్మన్ నలగట్ల నాగలక్ష్మి జాతీయ జెండాలు ఎగురవేశారు. గరల్స్ హైస్కూల్లో హెచ్‌ఎం వీరాస్వామి విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు అందించారు. బధిరుల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గుండా చినవెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి, పోలీస్‌స్టేషన్లో ఎస్సై రామిరెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్ష, కార్యదర్శులు బండ్ల డేవిడ్, మర్రి లక్ష్మీనారాయణ జెండా ఎగురవేశారు. పద్మశాలీయుల సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లు సోమా శేషాద్రి, గోపురపు చంద్ర, అవ్వారు ఆదినారాయణ, సోమా యానాదిశెట్టి ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సన్మానం చేశారు. తొర్రగుడిపాడులో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ యద్దనపూడి అంజమ్మ జెండా ఎగురవేయగా, గుడిపూడివారిపాలెంలో గుడిపూడి వెంకట్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

**సంతనూతలపాడు మండలంలో...**

సంతనూతలపాడులోని ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, బస్టాండ్ వద్ద, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ జాతీయ జెండా ఎగురవేశారు.

**నాగులుప్పులపాడు మండలంలో...**

నాగులుప్పలపాడు: స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి జెండా ఎగురవేశారు. ఉప్పుగుండూరు పార్కులో జెడ్పీటీసీ యాదల రత్నభారతి, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్టేట్ ప్రత్యేకాధికారి యాదల అశోక్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన కొంజేటి సురేష్‌ను సత్కరించారు. నాగులుప్పలపాడులో ఆంధ్రప్రదేశ్ టుబాకో యూనియన్ ఎరువుల డిపో వద్ద నిర్వహించిన వేడుకల్లో టుబాకో యూనియన్ అధ్యక్షుడు వాకా బసిరెడ్డి, పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ సుజన్‌కుమార్, ఎంపీడీవో జయమణి, పొగాకు బోర్డు జీఎం హరిబాబు, మాదాసు రాంబాబు, సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, వడ్డిముక్కల శ్రీను, దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీలు పాద పవన్, మున్నంగి వెంకట్రావు, తాటి అనురాధ, మున్నంగి రమ్య తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపట్నం మండలంలో...**

కొత్తపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీవీ రమణారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుజాత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బి.సాంబశివరావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. కొత్తపట్నం, ఈతముక్కల, అల్లూరు, ఆలూరు, కేజీబీవీల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సచివాలయాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైష్ణవి, శివపార్వతి పాల్గొన్నారు. ఎస్ఆర్ స్కూల్లో హెచ్‌ఎం ములకా రామిరెడ్డి జెండా ఆవిష్కరించారు.





రాచవారిపాలెం స్కూల్లో జెండా వందనం చేస్తున్న యాదల అశోక్‌బాబు, సర్పంచ్



మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ, నాయకులు, అధికారులు



సంతనూతలపాడు ఏఎంసీలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ బంగారుబాబు



సంతనూతలపాడులో జెండావందనం చేస్తున్న దుంపా చెంచిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు



చీమకుర్తిలో మాజీ సైనికులను సత్కరిస్తున్న పద్మశాలీయుల సంఘ నాయకులు



చీమకుర్తిలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్, జెడ్పీటీసీ



నాగులుప్పలపాడులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి



నాగులుప్పలపాడులో జెండా ఎగురవేస్తున్న వాకా బసిరెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి



కొత్తపట్నం ఎస్ఆర్ స్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం రామిరెడ్డి